# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ బుధవారం 25 సెప్టెంబర్ 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 75

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారం



# ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లను గుర్తించాలి

**హైదరాబాద్ మహానగరంలో అవుటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) లోపల ఉన్న ప్రతి చెరువు, నాలాల్లో ఆక్రమణల వివరాలు సేకరించాలని, అంతటా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లను గుర్తించాలని, సంబంధిత పూర్తిస్థాయి నివేదికను ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు.**

హైదరాబాద్:హైదరాబాద్ మహానగరంలో అవుటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) లోపల ఉన్న ప్రతి చెరువు, నాలాల్లో ఆక్రమణల వివరాలు సేకరించాలని, అంతటా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లను గుర్తించాలని, సంబంధిత పూర్తిస్థాయి నివేదికను ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇకపై ఎక్కడా ఆక్రమణలకు గురికాకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని, అన్ని చెరువుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని అన్నారు. ఆక్రమిత చెరువులు, నాలాలతో పాటు మూసీ పరీవాహక ప్రాంతంలో నివసిస్తున్న అర్హులైన పేదల వివరాలు సేకరించాలని చెప్పారు. ఆయా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి రావద్దని, వారికి రెండు పడకగదుల ఇళ్లు కేటాయించాలని లేదా మరో ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశించారు. దసరాలోపు మెట్రో విస్తరణ మార్గానికి సంబంధించి పూర్తిస్థాయి డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించాలని సూచించారు. ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గానికి సంబంధించి పూర్తిస్థాయి నివేదిక రూపొందించాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పురపాలక ముఖ్య కార్యదర్శి దానకిశోర్, మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు."అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణను బాధ్యతగా చేపట్టాలి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని కాపాడుకోవాలి. ఇకపై చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురికాకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలి. అదే సమయంలో నిజమైన, అర్హులైన పేదలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి. పాత బస్తీ మెట్రో విస్తరణ పనులను వేగంగా చేపట్టాలి. మెట్రో మార్గాలకు

- ఇకపై ఎక్కడా ఆక్రమణలు జరగొద్దు
- ఓఆర్ఆర్ లోపల చెరువులు,
- నాలాల వివరాలు సేకరించాలి
- ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లను గుర్తించాలి
- సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- అర్హులైన పేదలకు రెండు పడకగదుల ఇళ్లు
- లేదా ప్రత్యామ్నాయం చూపించాలి
- దసరాలోపు కేంద్రానికి
- మెట్రో విస్తరణపై డీపీఆర్
- సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

సంబంధించిన భూసేకరణ, ఇతర అడ్డంకులుంటే వాటిపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి, పరిష్కరించాలి" అని సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్, ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట సహా మెట్రో విస్తరణకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఇకపై ఎక్కడా ఆక్రమణలు జరగొద్దుహైదరాబాద్ మహానగరంలో అవుటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) లోపల ఉన్న ప్రతి చెరువు, నాలాల్లో ఆక్రమణల వివరాలు సేకరించాలని, అంతటా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లను గుర్తించాలని, సంబంధిత పూర్తిస్థాయి నివేదికను ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు.



2లో

## కమిషన్ల కక్కుర్తి వల్లనే కల్తీ నెయ్యి

దీనికంతటికీ జగనే కారకుడు

సిపిఐ నేత నారాయణ ఘాటు విమర్శలు



2లో

## కర్నాటక సిఎం సిద్ధరామయ్యకు హైకోర్టులో చుక్కెదురు

ముడా విచారణపై గవర్నర్ నిర్ణయానికి సమర్థన

# హైడ్రా కూల్చివేతల్లో సామాన్యులే సమిధలు

సిఎం సోదరుడికి మాత్రం మినహాయింపులు

కోర్టు నుంచి స్టే తెచ్చుకునేలా వెసులుబాటు

ఇంటింటికి వెళ్లి కండువాలు కప్పి చేర్చుకోలేదా

ఎమ్మెల్యే గాంధీని మావాడు అంటూ ఇంకా బుకాయింపులా

పార్టీ సమావేశంలో మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్



2లో

## ఎడమకాల్వ గండ్లు త్వరగా పూర్తి చేయండి

### పనుల ఆలస్యంపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం



**సూర్యాపేట:** నాగార్జున సాగర్ ఎడమ కాల్వ మరమ్మతు పనుల్లో జాప్యంపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఇంకా ఎన్నిరోజులు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో నిర్లక్ష్యాన్ని సహించబోమని చెప్పారు. పనుల్లో జాప్యానికి కారణమైన ఇంజినీర్లపై ఎందుకు చర్యలు తీసుకోవద్దో తెలుపాలన్నారు. ఇటీవల వచ్చిన వరదలకు సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కాగితపు రామచంద్రాపురం వద్ద నాగర్జున సాగర్ ఎడమ కాలువకు గండిపడింది.గండి పూడ్చివేత పనులు గత వారం ప్రారంభమయ్యాయి ఆ పనులు ఇప్పటికే పూర్తి కావాల్సి ఉండగా.. ఆ పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.. గండిపూడ్చివేత పనులు జరుగుతున్న తీరును పరిశీలించిన మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లే గండి పూడ్చివేత పనులు ఆలస్యం అవుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇప్పటికైనా పనులు త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

# టీచర్ అసభ్య ప్రవర్తనపై ఆందోళన

## కామారెడ్డిలో పోలీసుల లాఠీఛార్జ్

**కామారెడ్డి:** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జీవన్‌దాన్ పాఠశాల వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. సభ్య సమాజం తలదించుకునేలా అభం, శుభం తెలియని ఆరేండ్ల పాపపై పీఈటీ లైంగికదాడికి యత్నించాడు. యూకేజీ విద్యార్థి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆరోపిస్తూ పాఠశాల వద్ద పాప బంధువులు గొడవకు దిగారు. కీచక ఉపాధ్యాయుడుని అరెస్టు చేయాలంటూ విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల వద్ద నిరసన చేపట్టడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన టీచర్‌ను శిక్షించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు–విద్యార్థుల తల్లిదండ్రులు, ఆందోళనకారుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐ రాజారామ్‌కు గాయాలయ్యాయి. ఆందోళనకారులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. పోలీసులు ఆందోళనకారులపై లాఠీ ఛార్జ్ చేశారు. భారీ ఎత్తున

- మిగతా 2వ పేజీలో





2లో

## రేవంత్‌కు ఓటుకు నోటు కేసు చిక్కులు

16న హాజరు కావాలంటూ ఇడి కోర్టు తాఖీదు

# నగరంలో పలుచోట్ల భారీ వర్షం

## అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



హైదరాబాద్ : నగరంలో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. మియాపూర్, కొండాపూర్, మాదాపూర్, అమీర్‌పేట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఉప్పల్, తదితర ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఈదురు గాలుల తాకిడికి వివిధ ప్రాంతాల్లో విరిగిపడిన చెట్లను డీఆర్ఎఫ్ సిబ్బంది తొలగిస్తున్నారు. రోడ్లపై వర్షం నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. ఐటీ కారిడార్, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. అవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని జీహెచ్ఎంసీ అధికారులు సూచించారు. అత్యవసర సేవల కోసం 040-21111111, 9000113667 సంప్రదించాలని తెలిపారు. అలాగే హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించింది. సుచిత్ర, గుండ్లపోచంపల్లి, బహదూర్‌పల్లి, సూరారం, కొంపల్లి, చింతల్, కండ్లకోయ, కృష్ణాపూర్, దుండిగల్, డబిల్‌పూర్ తదితర ప్రాంతాల్లో ఇప్పటికే వర్షం కురుస్తోంది. కరీంనగర్, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి జిల్లాల్లో కాసేపట్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం గంటకు 40 నుంచి 50 కి.మీ, గురువారం 30 నుంచి 40 కి.మీ వేగంతో అక్కడక్కడ గాలులు వీచే అవకాశం ఉందని ప్రకటించింది. మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఉత్తరాంధ్ర- దక్షిణ ఒడిశా తీరం వద్ద పశ్చిమ మధ్య బంగాళాఖాతం దాని పరిసర వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని పేర్కొంది.

## ఔటర్ దాటుతున్న హైడ్రా చర్యలు

**హైదరాబాద్:** హైదరాబాద్‌తో పాటు నగరంతోపాటు నగరం చుట్టూ ఉన్న చెరువుల సంరక్షణపై హైడ్రా పక్కా ప్రణాళికను సిద్ధం చేస్తోంది. కొన్ని తటాకాల విషయంలో అధికారులు హద్దులు మార్చినట్లు, తప్పుడు పత్రాలు సృష్టించినట్లు హైడ్రా విచారణలో తేలింది. వాటిని చట్టపరంగా ఎదుర్కొ నేందుకు కమిషనర్ రంగనాథ్ కేంద్ర ప్రభుత్వ సంస్థ సాయం తీసుకోబోతున్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఎన్ఆర్ఎస్‌సీ నుంచి 45 ఏళ్ల నాటి ఉపగ్రహ చిత్రాలను సేకరించేందుకు సిద్ధమయ్యారు. హైడ్రా, ఎన్ఆర్ఎస్‌సీ మధ్య త్వరలో ఒప్పందం జరగనుంది. ఇప్పుడు వెనకడుగు వేస్తే.. నగరంలో మిగిలిన అరకొర చెరువులు కూడా కబ్జా అవుతాయని, యుద్ధప్రాతిపదికన వాటిని రక్షించాల్సిన అవసరం ఉందని హైడ్రా భావిస్తోంది. లక్ష్యం నెరవేరే వరకు వెనకడుగు ఉండదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.

సరైన ఆధారాలతో కూల్చివేతలు చేపట్టినప్పుడే పనులు లక్ష్యం ప్రకారం కొనసాగుతాయని హైడ్రా భావిస్తోంది. అందులో భాగంగా ఇటీవల కమిషనర్ రంగనాథ్ బాలానగర్‌లోని ఎన్ఆర్ఎస్‌సీ కేంద్రాన్ని సందర్శించారు. శాస్త్రవేత్తలతో హైడ్రా కార్యక్రమాలను పంచుకున్నారు. చెరువుల రక్షణకు సాయం కావాలని అడిగారు. అధికారికంగా చెరువుల హద్దులను నిర్ణయించి, స్పష్టమైన పటాలను ఇవ్వాలని కోరారు.

కొందరు అధికారులు ఎఫ్‌టీఎల్ హద్దులను మార్చినట్లు తెలుస్తోంది. అలాంటి సందర్భాల్లో ఎన్ఆర్ఎస్‌సీ పటాలు ఉపయోగపడతాయి. అధికారికంగా వాటిని కొనుగోలు చేస్తామని, త్వరగా ఏర్పాటు చేయాలని శాస్త్రవేత్తలను కోరాం అని రంగనాథ్ వివరించారు. ఎన్ఆర్ఎస్‌సీ సంస్థ ఇప్పటికే హైడ్రా అభ్యర్థన మేరకు 56 చెరువుల పటాలను అందజేసింది. 1979–2023 ఏళ్ల మధ్య చెరువులు ఏ విధంగా ఆక్రమణకు గురయ్యాయో చిత్రాలతో సహా వివరించింది. అనేక తటాకాలు కొన్ని రోజుల్లో కనుమరుగవుతాయని చెప్పడమే వాటి ఉద్దేశం. ఆయా పటాలను మరింత పక్కాగా రూపొందించి, హద్దులను నిర్ణయించాలని తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశోధన సంస్థను కోరడం గమనార్హం. ఈ క్రమంలో ఉపగ్రహ చిత్రాల ఆధారంగా గతంలో ఉన్న చెరువులు నాలాలు గుర్తించి త్వరగా చర్యలు చేపట్టబోతున్నారు. ఈ క్రమంలో చెరువుల రక్షణపై మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోబోతున్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండని నేత కెసిఆర్

**హైదరాబాద్:** కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో ఉండడన్న విషయం అధికారంలో ఉన్నప్పుడే అందరికీ తెలుసు. అలాగే అధికారం కోల్పోయినా అలాగే వ్యవహరిస్తున్నారు. ఉద్యమ సమయంలో కూడా అదే ధోరణి కనబర్చారు. ఆయన నేరుగా ప్రజలను కలుసుకునే వీలు లేకుండా తన వైఖరిని ధృడపర్చుకున్నారు. అందుకే ప్రజలు ఆయనను కలవడానికి అవకాశం లేదు. ప్రజలను కలవకుండా,నేతలతో చర్చించకుండా బలమైన నేతగా ఎక్కువ కాలం మనలేరని కూడా రుజువు చేసుకు న్నారు. గత పదేళ్ల ఆయన పాలనలో తనకు తానుగా నిర్మించుకున్న ఇనుపగోడల కారణంగా ప్రజల అవసరాలను గుర్తించలేక పోయారు. సమస్యలను ప్రస్తావిస్తే దాటవేతలు లేదా విమర్శలు ఎక్కువయ్యాయి. తెలంగాణ ఏర్పడ్డది మొదలు ప్రజల పక్షాలన నిలిచి పనులు చేసుకుంటూ పోతే ఇవాళ బిఆర్ఎస్ ఇంతగా ఇతర పార్టీలను విమర్శించాల్సిన అవసరం ఏర్పడేది కాదు. ప్రజలను పట్టించుకుని ఉంటే తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన నేతగా కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. కానీ దాదాపు పదేళ్ల పాటు భరించారు. లాభం లేదనుకుని తీర్పు ఇచ్చారు. దీనిని బిఆర్ఎస్ నేతలు అర్థం చేసుకోవడం లేదు. తమ
పదేళ్ల కాలంలో అంతా బ్రహ్మాండంగా చేశామని డప్పు కొట్టుకుంటున్నారు. అందుకే అదేపనిగా
విమర్శల ద్వారా ప్రజల్లో ఉండాలని చూస్తున్నారు. వీరు గతంలోనే ప్రజలకు దగ్గరగా ఉంటే ఆ పార్టీని ప్రజలు విస్మరించేవారూ కాదు. కానీ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఇంకా కాంగ్రెస్,టిడిపి, బిజెపిలను తిడుతూ, సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ పోతే ఓట్లు రాలే పరిస్థితి ఇప్పుడు కూడా లేదు. ఆరుదశాబ్దాల వివక్ష కారణంగా దెబ్బతిన్న తెలంగాణ ప్రాంతానికి నూతన దిశానిర్దేశం చేయడానికి, చరిత్రలో ఒక విశిష్ట నాయకుడిగా నిలవడానికి వచ్చిన అవకాశాలను కెసిఆర్ తనకు తానుగా చేజార్చుకున్నారు. ఎందరో బలిదానాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా, ఆ విజయం తనదేనని కెసిఆర్ అన్నా ఎవరుకూడా పెద్దగా అభ్యంతరం చెప్పలేదు. ఒక ఆశయం కోసం సుదీర్ఘపోరాటం జరిపి, దాని విజయాన్ని ప్రజలంతా కెసిఆర్ చేతిలో పెట్టారు. అయితే కెసిఆర్ సిఎం అయ్యాక అధికారాన్ని సంఖ్యాబలాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రజలకు పింఛన్లు, తాయిలాలు ఇస్తూ సాదాసీదా నాయకుడిగా మిగిలిపోయారు. ప్రజలు ఇలాంటి పందారాలను కోరుకోలేదు. పనులు చేయాలని చూశారు. హామీలను అమలు చేసి కొత్త తెలంగాణకు తెరతీయాలని చూశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం ఆయన కులవృత్తులకు ఆర్థిక సాయం అందించినా అది ఓట్ల కోసం చేస్తున్న ప్రయత్నంగా నిరూపితమయ్యింది. ఓటుకునోటు పథకాలు అమలవు తున్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడింది. చెరువుల పూడికతీత అంతా ఆర్భాటపు ప్రచారంగా సాగింది. మిషన్ భగీరథ కూడా అంతే. ఇలాంటి వాటి ద్వారా లబ్ధి పొందాలనుకున్నప్పుడు పటిష్టంగా కార్యక్రమాలు అము చేసి ఉంటే బాగండేది. అవేవీ చేయకుండా కేవలం కేంద్రాన్ని,ఎదుటి వారిని తిట్టడం ఇప్పుడు రాజకీయ ప్రచారంగా మారింది. విమర్శలతో ఒనగూరే ప్రయోజనం సున్నా బిఆర్ఎస్ నేతలు తెలుసుకోవాలి. సమస్యలను గుర్తించి ముందుకు సాగాలి. కెసిఆర్ కూడా ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావాలి. తమ హయాంలో జరిగిన తప్పులను గుర్తించి చర్చించాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు.

## ములుగు మున్సిపల్ బిల్లును ఆమోదించండి

**హైదరాబాద్:** ములుగు మున్సిపాలిటీ బిల్లును తక్షణం ఆమోదించాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రి సీతక్క కోరారు. గత ప్రభుత్వ హయాంలోనే దీనిని మున్సిపాలిటీగా చేశారని గుర్తు చేశారు. ఈ మేరకు మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో మంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మారుస్తూ 2022లో అసెంబ్లీ పాస్ చేసిన బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని గవర్నర్‌కు సీతక్క వినతి పత్రం సమర్పించారు. సాంకేతికపరమైన చిక్కులతో ములుగు మున్సిపాలిటీ బిల్లు ఇంతకాలం పెండింగ్‌లోనే ఉండిపోయిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వ తప్పిదాలతో మున్సిపాలిటీకి ములుగు నోచుకోని పరిస్థితి. తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ బిల్లులోనే ములుగు మున్సిపాలిటీ అంశాన్ని గత ప్రభుత్వం చేర్చింది. అదే బిల్లులో జీహెచ్ఎంసీ చట్టానికి సవరణలు ప్రతిపాదించింది గత సర్కార్. దీంతో ములుగు మున్సిపాలిటీ బిల్లు గందరగోళంగా మారిపోయింది. సభ్యుల గందరగోళం నడుమ 2022లో బిల్లును అప్పటి ప్రభుత్వం పాస్ చేసింది. అయితే న్యాయపరమైన, సాంకేతికపరమైన అంశాల నేపథ్యంలో బిల్లును గత గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్ రాష్ట్రపతి ఆమోదానికి పంపించారు. దీంతో ములుగు మున్సిపాలిటీ బిల్లు పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఈ క్రమంలో బిల్లు వివరాలు గవర్నర్‌కు అందజేసిన మంత్రి సీతక్క.. ములుగుకు మున్సిపాలిటీ హోదా కల్పించే బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని విజ్ఞప్తి చేశారు.

## కమీషన్ల కక్కుర్తి వల్లనే కల్తీ నెయ్యి

తిరుపతి:శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి కలవడానికి మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కారణమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంతజరుగుతున్న వైకాపా నాయకుల వ్యాఖ్యలు ఏహ్యంగా ఉన్నాయని అన్నారు. తిరుమల పవిత్రతను దెబ్బతీయడం దారుణమని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ..వైసీపీ హయాంలో రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రభుత్వానికి కోట్ల నష్టం వచ్చిందని తెలిపారు. నష్టాన్ని కప్పిపుచ్చుకోవడానికి కమిషన్ల కోసం వెతికారని.. అప్పటి టీటీడీ ఈవో ధర్మారెడ్డి సలహాతో తిరుమల నెయ్యిపై దృష్టి పెట్టి తక్కువ ధరకే టెండర్ ఇచ్చి కమిషన్ తీసుకున్నారని విమర్శలు గుప్పించారు. కల్తీ నెయ్యిలో వచ్చిన కమిషన్ జగన్‌కు వెళ్లిందన్నారు. తిరుమల పవిత్రతను మంట కలిపింది జగన్‌మోహన్ రెడ్డి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మారెడ్డిని టీటీడీ ఈవోగా పెట్టడం సరైన నిర్ణయం కాదన్నారు. ధర్మారెడ్డి వల్లే తిరుమలలో అరాచకాలు జరిగాయన్నారు. కర్ణాటక నెయ్యి టెండర్‌ను ఎందుకు ధర్మారెడ్డి రద్దు చేశారని ప్రశ్నించారు. లడ్డూ గురించి ఇష్టానుసారం మాట్లాడడం ఇకనైనా మానుకోవాలన్నారు. సుప్రీంకోర్టు సమోటోగా లడ్డూ వ్యవహారంపై విచారణ జరిపించాలని కోరారు. కమ్యూనిస్టులు దేవుడికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.కేంద్రమంత్రి అమిత్ షా వామపక్ష శత్రువులను లేకుండా చేస్తున్నారని.. అమిత్ షా క్రిమినల్ అంటూ వ్యాఖ్యలు చేశారు. రాజకీయ సైద్ధాంతిక వ్యవస్థను నాశనం చేయడానికి అమిత్ షా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కత్తితో రాజకీయం చేస్తే కత్తితోనే పోతారని హెచ్చరించారు. లోపాల్ని ఎత్తి చూపేవారిని చంపేయడం సరైంది కాదన్నారు. మోడీకి వ్యక్తిగతమైన పలుకుబడి తగ్గిందన్నారు. నైతికంగా మోడీ ఓడిపోయారన్నారు. మోదీని కొనసాగించకూడదని ఆర్ఎస్ఎస్ నిర్ణయం తీసుకుందని చెప్పారు. బీజేపీ హయాంలో మహిళలపై అరాచకాలు పెరిగిపోయాయని దుయ్యబట్టారు. మోదీ విదేశాలకు ఎందుకు వెళు తున్నారని ప్రశ్నిస్తూ.. భారతదేశానికి మోడీ ఛీఫ్ గెస్ట్ ప్రధానిగా మారారని ఎద్దేవా చేశారు. రాజకీయ నాయకుడిగా వ్యవహరిస్తున్న తమిళనాడు గవర్నర్‌ను రీకాల్ చేయాలన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు ముందుగా పరిష్కరించాలని నారాయణ డిమాండ్ చేశారు.

## కర్నాటక సిఎం సిద్దరామయ్యకు హైకోర్టులో చుక్కెదురు

**బెంగుళూరు:** కర్నాటక సీఎం సిద్ధరామయ్యకు.. హైకోర్టులో చుక్కెదురైంది. ముడా స్కామ్‌లో సీఎంను విచారించాలని గవర్నర్ థావర్ చాండ్ గెహ్లాట్ చేసిన నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సిద్ధరామయ్య కోర్టును ఆశ్రయించారు. జస్టిస్ ఎం నాగప్రసన్న నేతృత్వంలోని బెంచ్ ఈ కేసులో తీర్పును ఇచ్చింది. గవర్నర్ గెహ్లాట్ వ్యక్తిగత నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నదని, ఆయన పూర్తిగా మెదడు పెట్టి ఈ నిర్ణయం తీసుకున్నట్లు జస్టిస్ నాగప్రసన్న తెలిపారు. అందుకే సీఎంను ప్రాసిక్యూట్ చేయాలని గవర్నర్ తీసుకున్న నిర్ణయంలో ఎటువంటి లోపం లేదని హైకోర్టు తెలిపింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో సుమారు 14 సైట్లను అక్రమ రీతిలో సీఎం సిద్దరామయ్య భార్యకు అప్పగించినట్లు ఆరోపణలు
ఉన్నాయి. ఆ కేసులో సీఎం సిద్దును విచారించాలని గవర్న్ గెహ్లాట్ ఆదేశాలు ఇచ్చారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ ప్రకారం, భారతీయ నాగరిక సురక్షా సంహితలోని సెక్షన్ 218 ప్రకారం.. సీఎంను విచారించే అవకాశాలు ఉన్నట్లు గవర్నర్ తన ఆదేశాల్లో తెలిపారు. సిద్దరామయ్య తరపున ప్రముఖ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వి, ప్రొఫసర్ రవివర్మ కుమార్ వాదించారు. ఇక గవర్నర్ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అడ్వకేట్ జనరల్ శశి కిరణ్ షెట్టి తమ వాదనలు వినిపించారు.

# హైడ్రా కూల్చివేతల్లో సామాన్యులే సమిధలు

**హైదరాబాద్:** హైడ్రా అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి టార్గెట్‌గా చేసుకుని కేటీఆర్ కామెంట్స్ చేశారు. వారికి కోర్టుకు వెళ్లేలాగా పరిస్థితి కల్పించి సామాన్యుల ఇళ్లు మాత్రం కూల్చేస్తున్నారని మండిపడ్డారు. ఎల్‌కేజీ చదివే వేదశ్రీకి తన పుస్తకాలు తీసుకునే సమయం కూడా ఇవ్వలేదు.. 50 ఏళ్ళ కస్తూరి బాయి తన జీవనాధారమైన చెప్పుల దుకాణం కోల్పోయింది.. 72 గంటల క్రితం కొన్న ఇల్లు నేల మట్టమైంది.. వారం ముందు గృహప్రవేశం చేసుకున్న ఇల్లు, అన్ని కాగితాలు ఉన్నా .. పేక మేడలా కూల్చివేయబడింది.. తిరుపతి రెడ్డి గారు.. క్షణం కూడా సమయం ఇచ్చే ప్రసక్తే లేదన్న హైడ్రా.. మీ విషయంలో నోరు మెదపలేదు.. వాల్టా అనుకుంటా.. ఏకంగా మీకు 30 రోజుల టైం ఇచ్చింది.. కోర్టులో స్టే సంపాదించుకున్నారు.. ప్రస్తుతం జరుగుతున్న కూల్చివేతల రావణకాష్టంలో మట్టి కూడా అంటనిది బహుశా మీకు మాత్రమేనా.. బుల్‌డోజర్ల కింద నలిగిపోతున్న సామాన్యులకు ఆ కిటుకేదో చెప్పండని అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. అలాగే రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటింటికి వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన సన్నాసి



వెధవ ఎవడు..? అని శ్రీధర్ బాబును కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్
కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చెరువు నిండితే కప్పలన్నీ వస్తాయని సామెత ఉండేది.. మనం ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాం.. అధికారంలో లేం.. మీ ఎమ్మెల్యే జంపు కొట్టిండు. కానీ ఇవాళ 150 మందితో సమావేశం అనుకుంటే.. వెయ్యి మందికిపైగా వచ్చారంటే శేరిలింగంపల్లి పోరాట స్ఫూర్తికి వందనం చేస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు. త్వరలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉప ఎన్నిక వస్తుంది. బరాబర్ మళ్లీ ప్రజలు బుద్ధి చెబుతారు. అరికెపూడి గాంధీకి పార్టీ ఏం అన్యాయం చేసింది. ఎందుకు పోయావంటే సమాధానం లేదు. మంత్రి శ్రీధర్ బాబు అతి తెలివిగా మాట్లాడుతుండు. ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్లాడుకొని మమ్మల్ని అంటున్నరని అంటుండు. నేను ఒక్కటే అడుగుతున్నా శ్రీధర్ బాబును.. అతి తెలివి ప్రదర్శిస్తున్న మంత్రి గారూ.. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే మావోడు కాదు.. మీ వోడు అంటున్నవ్.. కొద్దిసేపు నీవు అంటున్నది నిజమే అనుకుందాం.. మరి ఆయనకు కండువా కప్పిన సన్నాసి వెధవ ఎవరు..? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి, సీనియర్ నేత కే కేశవరావు ఇంటికి వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన దౌర్భాగ్యుడు, సన్నాసి వెధవ ఎవడు..? చెప్పు శ్రీధర్ బాబు దమ్ముంటే. చెప్పుకునేందుకు కొంత సిగ్గుమానం ఉండాలి అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.



## రేవంత్‌కు ఓటుకు నోటు కేసు చిక్కులు

**16న హాజరు కావాలంటూ ఇడి కోర్టు తాఖీదు**

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓటుకు నోటు కేసులు చిక్కులు తప్పేలా లేవు. ఈ కేసులో పెద్ద ఎత్తున అక్రమ నగదు చెలామణి జరిగిందని ఈడీ నమోదు చేసిన కేసులో ఆయనకు సమన్లు జారీ అయ్యాయి. వచ్చే నెల పదహారో తేదీన కోర్టు ఎదుట హాజరు కావాలని రేవంత్ రెడ్డి సహా నిందితులందరికీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో విచారణకు నిందితులు అందరూ డుమ్మా కొడుతున్నారు. మంగళవారం జరిగిన వాయిదాకు కేవలం మత్తయ్య మాత్రమే హాజరయ్యారు. దీంతో కోర్టు నిందితలందరూ విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు నామినేటెడ్ ఎమ్మెల్సీగా ఉన్న స్టీఫెన్‌సన్‌కు డబ్బులు ఎర చూపారని తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఆ కేసులో ఆయన చాలా రోజు పాటు జైల్లో ఉండి బెయిల్ తెచ్చుకున్నారు. అలా డబ్బులు ఎర చూపిన సమయంలో రూ. యాభై లక్షలు రేవంత్ దగ్గర బ్యాగులో ఉన్నాయి. దీంతో నగదు అక్రమ చెలామణి చేశారని ఏసీబీ ఈడీకి కేసు రిఫర్ చేసింది. ఈ అంశంపై ఈడీ కూడా కేసు నమోదు చేసింది. ఏసీబీ నోదు చేసిన కేసులో విచారణ జరుగుతోంది. రేవంత్ రెడ్డి సీఎం అయినందున ఆ కేసును ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయాలని బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి వేసిన పిటిషన్ ను ఇటీవల సుప్రీంకోర్టు తిరస్కరించింది. అయితే ఈ కేసు దర్యాప్తు, విచారణ విషయంలో రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోకూడదని స్పష్టం చేసింది. ఇదే కేసులలో ఈడీ దాఖలు చేసిన కేసులో విచారణ నెమ్మదిగా సాగుతోంది. కోర్టుకు నిందితులు సరిగ్గా హాజరు కావడం లేదు. ఈ కేసులో మధ్యవర్తిగా వ్యవహరించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న క్రైస్తవ మత ప్రచారకర్త జెరూసలేం మత్తయ్య మాత్రం అటు ఏసీబీ కేసులోనూ.. ఇటు ఈడీ కేసులోనూ రెగ్యులర్ కోర్టుకు హాజరవుతున్నారు. ఇతరులు ఎవరూ హాజరు కాకుండా..హాజరు మినహాయింపు పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. దీంతో కోర్టు వచ్చే నెల పదహారో తేదీన నిందితులు అందరూ కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సీఎం పొజిషన్‌లో ఉన్నందున కోర్టుకు హాజరవుతారా లేదా అన్న దానిపై సస్పెన్స్ నెలకొంది. ఆయన తరపున లాయర్ హాజరయ్యేలా ఈడీ కోర్టులోనో లేకపోతే హైకోర్టులోనే పిటిషన్ వేసే ఆలోచన చేస్తున్నట్లుగా ఉంది. గతంలో ఏపీ సీఎంగా జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు ఆయనపై నమోదైన సీబీఐ, ఈడీ కేసుల్లో కూడా కోర్టుకు హాజరు కాలేదు. సీఎం బాధ్యతల కారణంగా ఆయన మినహాయింపు కోరుకున్నారు.

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

విశాఖపట్టణం: మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తన ప్రభావంతో పశ్చిమ మధ్య బంగాళాఖాతం,దక్షిణ ఒడిశా తీరాలకు ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంపై అల్పపీడనం ఏర్పడింది. దానికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఏపీలో వచ్చే మూడు రోజులపాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో
కూడిన జల్లులు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. భారీ నుండి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఉపరితల గాలులు గంటకు 30–40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది. బుధవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. గురువారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశము ఎక్కువగా ఉంది.

## తిరుపతిలో స్వామీజీల నిరసన

**తిరుపతి:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై స్వామీజీలు నిరసన బాటపట్టారు. ఏపీ, తెలంగాణ సాధు పరిషత్ ఆధ్వర్యంలో తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం ఎదుట స్వామీజీలు ఆందోళనకు దిగారు. లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆలయాల్లో అన్యమతస్థులను ఉద్యోగులుగా నియమించవద్దని డిమాండ్ చేశారు. టీటీడీ మాజీ చైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, అప్పటి ఈవోలు జవహర్ రెడ్డి, ధర్మారెడ్డి తరదితరులపై చర్యలు తీసుకోవాలన్నారు. సేవ్ తిరుమల.. సేవ్ టీటీడీ నినాదాలతో హోరెత్తించారు. వారితో టీటీడీ ఈఓ శ్యామలరావు చర్చలు జరిపారు.

## మున్నేరు వరదలతో ప్రకాశ్ నగర్ బ్రిడ్జికి ప్రమాదం

**ఖమ్మం:** ఖమ్మంలో అక్రమ నిర్మాణాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో యంత్రాంగం చాలా బాగా పనిచేసిందని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో మంత్రి తుమ్మల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... తాగునీరు విద్యుత్ పునరుద్ధరణ సకాలంలో పూర్తి చేశారని అన్నారు. ప్రకాశ్ నగర్ బ్రిడ్జి మున్నేరు వరదల వల్ల మొత్తం 24 స్పాన్స్‌లో తొమ్మిది స్పాన్‌లు పక్కకు జరిగాయని అన్నారు. ఒక్కో స్పాన్ యథాతథ స్థితిలో బేరింగ్‌లు మార్చి పెట్టాలంటే పది రోజులు సమయం పడుతుందని చెప్పారు. బిల్డ్ కాన్ కంపెనీ వారు బ్రిడ్జి మరమ్మతు పనులు చేస్తారని అన్నారు. మూడు నెలల్లో బ్రిడ్జినీ యథాతథ స్థితికి తెస్తామని తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా మున్నేరు పాత చప్టాపై రాకపోకలు కొనసాగుతాయని చెప్పారు. రిటైనింగ్ వాల్ రీ డిజైన్‌పై ఎక్సపర్ట్ కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు. నిపుణుల నివేదిక ఆధారంగా రెటైనింగ్ వాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. వచ్చే వంద ఏళ్లకు విపత్తుల వల్ల ఇబ్బందులు లేకుండా మున్నేరు రిటైనింగ్ వాల్...డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని స్పష్టం చేశారు. మున్నేరు వరద తగ్గగానే పది రోజుల్లో ప్రకాశ్‌నగర్ వద్ద కాజ్‌వేపై రాకపోకలు కొనసాగుతాయని చెప్పారు. ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారుల వల్ల రింగ్ రోడ్డు ఏర్పాటుకు మార్గం సుగమైందని చెప్పారు. జాతీయ రహదారులు రింగ్ రోడ్డు వల్ల ఖమ్మం ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఉండబోతుందని చెప్పారు. ఖమ్మం టూ సూర్యాపేట... ఖమ్మం టూ కోదాడ జాతీయ రహదారి పూర్తి అయిందని అన్నారు. ఖమ్మం టూ కురవి జాతీయ రహదారి పనులు వచ్చే ఉగాది నాటికి పూర్తి అవుతాయని వివరించారు. ఆయిల్ ఫాం పై ఇంపోర్ట్ టాక్స్ పెంచడం వల్ల పామాయిల్ రైతులకు అదనపు లాభాలు వస్తాయని చెప్పారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంచి మనస్సుతో పామాయిల్ రైతులకు మేలు చేశారని తెలిపారు. కరవు కాటకాలు విపత్తుల వల్ల ఆయిల్ ఫాంకు ఎలాంటి నష్టం రాదని చెప్పారు. తెలంగాణ రైతాంగం ఆయిల్ ఫాం సాగు బాట పట్టాలని సూచించారు. వరదల వల్ల రైతు రుణమాఫీ కుటుంబ నిర్ధారణ ఆలస్యమవుతుందని చెప్పారు. ప్రస్తుతం వచ్చిన డేటా వరకు రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని అన్నారు. ఆఖరి రైతు వరకు రుణమాఫీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.

## ఆదర్శప్రాయుడు సీతరాం ఏచూరి

**హైదరాబాద్:** సమకాలీన రాజకీయాల్లో సీతారాం ఏచూరి ఆదర్శప్రాయుడు అని, నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడిన ధీశాలి అని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. హైదరాబాద్ లోని ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభలో మహేశ్‌కుమార్ మాట్లాడారు. 'విద్యార్థి ఉద్యమం నుంచి కమ్యూనిస్టు భావాలను పుణికి పుచ్చుకుని దేశంలో ఎన్నో విప్లవాత్మక పోరాటాల్లో భాగస్వాములయ్యారు. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదగడం అంటే మామూలు విషయం కాదు.

2004లో యూపీఏ ప్రభుత్వం ఏర్పాటు, కనీస ఉమ్మడి కార్యక్రమం రూపకల్పనలో కమ్యూనిస్టుల, ఏచూరి పాత్ర కీలకం. నేటి యువత ఏచూరి లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవడం ఎంతైనా అవసరం ఉంది. దేశంలో మతతత్వ శక్తులపై రాజీలేని పోరాటం చేసిన ఏచూరి శ్లాఘనీయుడు. ప్రస్తుత పరిస్థితుల్లో భారతదేశం ఇలాంటి లౌకికవాదిని కోల్పోవడం బాధాకరం అని అన్నారు.

## తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారం

**అమరావతి:** తిరుమల లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యి కల్తీపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ని ఏపీ ప్రభుత్వం మంగళవారం నియమించింది. గుంటూరు రేంజ్ ఐజీగా ఉన్న సర్వ శ్రేష్ఠ త్రిపాటిని సిట్ అధిపతిగా నియమించింది. సిట్ డీఐజీగా విశాఖ రేంజ్‌లో పనిచేసిన గోపీనాథ్ జెట్టిని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు నియమించారు. సిట్ ఎస్పీగా కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజును నియమించారు. ఈ సిట్ టీమ్‌లో మరి కొంతమంది డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలను ఏపీ ప్రభుత్వం నియమించనుంది. మరోవైపు వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు వినియోగించినట్లు ఎన్‌డీడీబీ తన నివేదికలో స్పష్టం చేసింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లో తీవ్ర కలకలం రేగింది. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించిన నిజనిజాలు వెలుగు లోకి తీసుకువచ్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా చంద్రబాబు ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. మరోవైపు ఈ ఘోర అపచారం నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం.. సోమవారం శాంతి హోమం నిర్వహించింది. అనంతరం శ్రీవారు కొలువు దీరిన ఆనంద నిలయంతోపాటు తిరుమాడ వీధుల్లో తిరుమల పూజారులు సంప్రోక్షణ నిర్వహించారు. లడ్డూ కల్తీ వ్యవహారంలో నిజాలు నిగ్గు తేల్చేందుకు చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుపతి లడ్డూ కల్తీ ఘటనపై లోతైన విచారణ చేసేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)ను ఏర్పాటు చేసింది. సర్వశ్రేష్ట త్రిపాఠి బృందం తిరుపతి లడ్డూ తయారీలో జరిగిన కల్తీ, దానికి బాధ్యులు ఎవరనే దానిపై లోతుగా విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక అందించనుంది.

## వరంగల్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ

**వరంగల్:** హైదరాబాద్ తరువాత వరంగల్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారని మంత్రి కొండా సురేఖా తెలిపారు. వరంగల్‌లో మంత్రి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు కౌన్సిల్లో తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. విపక్ష కార్పొరేటర్లకు కూడా నిధులు అందరితో సమానంగా కౌన్సిల్లో మాట్లాడడానికి సమయం కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. నగరంలో ఆక్రమణలకు గురైనా ప్రభుత్వ స్థలాలను గుర్తించి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకునే విధంగా తీర్మానం చేశారని మంత్రి కొండా సురేఖా
తెలిపారు. వరంగల్ నగరంలో అన్ని చెరువులపై అభివృద్ధి దిశగా తీర్మాణం చేశామన్నారు. మరోవైపు.. నయీంనగర్ నాల బ్రిడ్జితో ముంపు ప్రాంతవాసుల కష్టాలు తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని మంత్రి చెప్పారు. అలాగే.. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి తీర్మానం చేసుకున్నామని తెలిపారు. కాళోజీ కళా క్షేత్రంపై గత ప్రభుత్వం చిన్న చూపు చూసింది.. ముఖ్యమంత్రి రేవంత్ చొరవతో ప్రత్యేక ఫండ్స్ తీసుకొచ్చామని మంత్రి కొండా సురేఖా తెలిపారు. అంతేకాకుండా.. వర్షా కాలంలో ప్రబలుతున్న రోగాలపై ప్రత్యేక టీం ఏర్పాటు చేసాం.. విద్య, వైద్యం, అభివృద్ధి సంక్షేమాలపై రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ముందు కెళ్తున్నామని అన్నారు. గత పాలకుల విమర్శలు తాము పట్టించుకోమని.. తమ పని తాము చేసుకుంటూ పోతున్నామని మంత్రి చెప్పారు. లక్షల కోట్లు మింగిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. తమకు అప్పుల కుప్పతో ప్రభుత్వాన్ని కాంగ్రెస్ చేతిలో పెట్టిందని పేర్కొన్నారు. ఇదే కాకుండా.. ప్రతి నెలా ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలను సకాలంలో ఇస్తున్నాం.. ఎక్కడా తగ్గకుండా ప్రతిచోట సంక్షేమ పథకాలను జనాలకు అందిస్తున్నాం.. గత ప్రభుత్వంలో గుట్టలు గుట్టలుగా ఉన్న సీఎం హెల్త్ రిలీఫ్ ఫండ్ తమ ప్రభుత్వంలో క్లియర్ చేస్తున్నామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవడం.. దాచుకోవడమే తప్ప ఏమీ చేయలేదని మంత్రి విమర్శించారు.

# నార్త్ అమెరికాలో దేవర ప్రీసేల్స్ అదుర్స్



ఆర్ఆర్ఆర్ సినిమాతో వరల్డ్‌వైడ్‌గా స్టార్‌డమ్ సంపాదించుకున్న టాలీవుడ్ హీరోల్లో టాప్‌లో ఉంటాడు గ్లోబర్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ . ఈ స్టార్ యాక్టర్ కాంపౌండ్ నుంచి అభిమానులు ఎప్పుడెప్పు డొస్తుందా..? అని ఎదురుచూస్తున్న చిత్రం దేవర విడుదలకు సిద్దంగా ఉంది. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం దేవర రెండు పార్టులుగా రానుండగా..దేవర పార్టు 1 సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. విడుదలకు ముందే రికార్డులతో హోరెత్తిస్తున్నాడు ఎన్టీఆర్. తాజాగా ఓవర్సీస్‌లో అరుదైన రికార్డు నమోదు చేశాడు. నార్త్ అమెరికాలో దేవర ప్రీ సేల్స్‌లో 2 మిలియన్ డాలర్ల మార్క్‌ను దాటి రికార్డు సృష్టించింది. ప్రభాస్ తర్వాత వరుసగా రెండు సినిమాలతో ఈ ఫిగర్‌ను దాటిన తొలి భారతీయ నటుడిగా అదిరిపోయే ఫీట్‌ను సొంతం చేసుకున్నాడు తారక్. యూఎస్‌ఏలో దేవర ప్రీమియర్స్ సెప్టెంబర్ 26ను షురూ కానున్నాయి. రక్తంతో సముద్రమే ఎరుపెక్కిన కథ.. మా దేవర కథ.. అంటూ యాక్షన్ పార్టుతో సాగుతున్న ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచడమే కాదు సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తుండగా.. ప్రకాశ్ రాజ్, మలయాళ యాక్టర్ ÷న్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ, హిమజ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## తెలుగులో సత్యం సుందరం పేరుతో కార్తీ చిత్రం

కోలీవుడ్ స్టార్ యాక్టర్లు కార్తీ , అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో నటించిన తమిళ చిత్రం మెయ్యళగన్. 96 ఫేం ప్రేమ్ కుమార్ సీ దర్శకత్వం వహించిన ఈ మూవీ తెలుగులో 'సత్యం సుందరం' పేరుతో విడుదల కానుంది. సెప్టెంబర్ 28న తెలుగు రాష్ట్రాల్లో విడుదలవుతోంది. సోమవారం ప్రమోషన్స్‌లో భాగంగా ఏర్పాటు చేసిన తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు హనుమాన్ దర్శకుడు ప్రశాంత్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా ప్రశాంత్ వర్మ ఆసక్తికర విషయమొకటి చెప్పి అందరిలో జోష్ నింపాడు. ఇటీవలే నేను ఓ స్క్రిప్ట్ గురించి చర్చించేందుకు కార్తీని చెన్నైలో కలిశానని చెప్పాడు. ఆ తర్వాత తాను కథకు ఇంప్రెస్ అయ్యానని.. అది మాస్ రోల్ అని కార్తీ అన్నాడు. ఈ కామెంట్స్‌తో ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో కార్తీ జాయిన్ అయ్యే అవకాశాలున్నాయని ఫిక్సయిపోతున్నారు అభిమానులు, మూవీ లవర్స్. ప్రశాంత్ వర్మ ప్రస్తుతం నందమూరి మోక్షజ్ఞ డెబ్యూ సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. కార్తీ ఈ సినిమాలో భాగం కాబోతున్నాడంటూ వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. మరి రాబోయే రోజుల్లో కార్తీ- ప్రశాంత్ వర్మ కాంబోలో సినిమా వస్తుందేమో చూడాలి. ప్రశాంత్ వర్మ మరోవైపు హనుమాన్ సీక్వెల్ ప్రాజెక్ట్ జై హనుమాన్‌ను కూడా లైన్‌లో పెట్టాడని తెలిసిందే.



## మీ కష్టపడే తత్వం ఎందరికో స్ఫూర్తిదాయకం

నాన్నకు ప్రేమతో.. రామ్‌చరణ్ మెగాస్టార్ చిరంజీవి డ్యాన్సుల్లో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్న తొలి నటుడిగా అరుదైన రికార్డు నెలకొల్పడడంతో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ చేతుల మీదుగా చిరంజీవి అవార్డును అందుకున్నాడు. గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఫర్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ డ్యాన్సింగ్ సెన్సేషన్‌గా నిలిచి.. మరోసారి తెలుగు సినిమా స్థాయిని ప్రపంచానికి చాటి చెప్పాడు.
ప్రియమైన నాన్నకు శు భాకాంక్షలు. 156 సినిమాలు, 24 వేల డ్యాన్సింగ్ మూమెంట్స్, 537 పాటలతో మీ 45 ఏండ్ల సినీ ప్రయాణంలో ఓనీబబి ఖసన్గీ÷తౌతిఇ ఈతిపె ÷ాబిజీసగా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు సంపాదించుకోవడం భారతీయ సినిమాలో చిరస్థాయిగా గుర్తుండిపోతుంది. మీ కష్టపడే తత్వం మిలియన్ల మందికి స్ఫూర్తిదాయకం.. మెమొంటోను అందుకున్న ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు.

# ఆస్కార్ బరిలో లాపతా లేడీస్

### పుష్పరాణిగా నటించిన ప్రతిభా రత్న ఆనందం



ఆమిర్‌ఖాన్ మాజీ భార్య కిరణ్‌రావు దర్శకత్వం వహించిన 'లాపతా లేడీస్' 2025 ఆస్కార్‌కు మన దేశం నుంచి అధికారికంగా ఎంపికైంది. దీనిపై ఆ సినిమాలో ప్రధాన పాత్ర పుష్పరాణిగా నటించిన ప్రతిభా రత్న ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు కృతజ్ఞతలు తెలిపారు. 'మా చిత్రం ఆస్కార్ బరిలో ఉండటం ఆనందంగా ఉంది. మాటలు రావడం లేదు. మేము ఈ చిత్రం ఆస్కార్‌కు మనదేశం నుంచి ఎంపికవ్వాలని ఎంతో కోరుకున్నాం. మా ఆశలు నిజమయ్యాయి. మా కష్టానికి ఫలితం దక్కింది. ఒక లక్ష్యాన్ని పెట్టుకొని పనిచేస్తూపోతే ఫలితాలు వాటంతట అవే వస్తాయి. ప్రస్తుతం నా విషయంలో ఇదే జరుగుతోంది. నేను ఊహించిన దాని కంటే రెట్టింపు ఆనందాన్ని పొందుతున్నా. కిరణ్‌రావు, ఆమిర్‌ఖాన్‌లను ఎప్పుడెప్పుడు కలుస్తానా' అని ఎ÷-జగ్గైటింగ్‌గా ఎదురుచూస్తున్నా' అని అన్నారు. ఈ చిత్రం ఆస్కార్‌కు ఎంపిక కావడం పట్ల దర్శకురాలు కిరణ్‌రావు ఆనందం వ్యక్తంచేశారు. 'అద్భుతమైన కథకు ప్రాణం పోసి తెరపైకి తీసుకు రావడానికి ఎంతో కృషి చేశాం. ఆ కష్టానికి దక్కిన ఫలితం ఇది. సరిహద్దులు దాటి.. మనుషులను చేరువ చేయడంలో సినిమా అనేది ఒక కీలక మాధ్యమంగా మారింది. ఇండియాలో ప్రేక్షకులు ఏ విధంగా ఈ చిత్రాన్ని ఆదరించారో ప్రపంచ స్థాయిలో అదే విధంగా అభిమానిస్తారని ఆశిస్తున్నా' అని తెలిపారు.ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో 12 మందితో కూడిన జ్యూరీ ఈ సినిమాను ఆస్కార్‌కు ఎంపిక చేసింది. దీనికి అస్సామ్ చెందిన దర్శకుడు జాహ్ను బారువా నేతృత్వం వహించారు. తాజాగా ఆయన ఈ చిత్రాన్ని ఎంపిక చేయడానికి గల కారణాన్ని ఆయన వివరించారు. 'జ్యూరీ అన్ని రంగాల్లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించే సరైన చిత్రాలను చూడాలి. ముఖ్యంగా లాపతా లేడీస్ భారతదేశ సామాజిక వ్యవస్థలు, నైతికతను చాటిచెప్పింది. భారతీయతను గొప్పగా చూపారు. అందుకే నామినేట్ అయిన 29 చిత్రాల్లో మేము దీన్ని ఎంపిక చేశాం. ఇది కేవలం ఒక్క రోజులో ఒకరు తీసుకున్న నిర్ణయం కాదు.. 8 రోజుల పాటు జ్యూరీ సభ్యులందరూ చర్చించుకొని 'లాపతా లేడీస్'ను ఎంపిక చేశాం' అని జాహ్ను బారువా అన్నారు.





## ఫ్యాషన్ వీక్‌లో తళుక్కుమన్న ఆలియా, ఐశ్వర్యా

ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌లో ఫ్యాషన్ వీక్ ఘనంగా సాగుతోంది. ప్రపంచ నలుమూలల నుండి వచ్చిన అందాల తారల సొగసుల సౌందర్యంతో లవ్ సిటీ మైమరచి కైపెక్కిపోయింది. భారత్ నుండి మాజీ మిస్ వరల్డ్ ఐశ్వర్య రాయ్‌తో పాటు బాలీవుడ్ తార అలియా భట్ తళుక్కుమనిపించారు. ఈ ఏడాది న్యూ యార్క్‌లో నిర్వహించిన మెట్ గాలాలో తన ఔట్ ఫిట్‌తో ప్రపంచ దృష్టిని మొత్తం ఆకర్షించిన అలియా భట్ తొలిసారి ఫాషన్ వీక్‌లో అందరి దృష్టి ఆకర్షించింది. మెటాలిక్ డ్రెస్‌లో ఆమె ర్యాంప్‌పై సోలో గాను అగ్రతారలు కెండల్ జెన్నర్, జేన్ ఫోండా, కారా డెలివింగ్నే మరియు ఐశ్వర్య రాయ్‌లతో కలిసి రోజ్ షో చేశారు. మరో వైపు ఐశ్వర్య రాయ్ రెడ్ బబుల్ గౌనులో సూపర్ ఎలిగెంట్‌గా కనిపించారు. ఇలా ఈ ఇద్దరు తమదైన ఫాషన్ స్టేట్‌మెంట్ పాస్ చేశారు. కాగా, పెళ్లి తరువాత సినిమాలు తగ్గించిన ఐశ్వర్య చివరిగా పొన్నియన్ సెల్వన్ లో కనిపించారు. మరోవైపు అలియా భట్ ఈ వారంలో జిగ్ర మూవీతో రానుంది.

## ఎన్టీఆర్‌ను దృష్టిలో పెట్టుకునే దేవర కథ



ప్రమోషన్స్‌లో దర్శకుడు కొరటాల శివ దేవర'రిలీజ్‌కు సిద్ధమవుతున్న వేళ మూవీ టీమ్ ప్రమోషన్స్‌లో జోరు పెంచింది. ఓ వైపు ఇంటర్‌నెట్ లో కొరటాల శివ ఆచార్య , అల్లు అర్జున్ ప్రాజెక్ట్ పై చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఈ విషయాలపై క్లారిటీ ఇచ్చారు. 'ఆచార్య' మూవీ ఫ్లాప్ తో 'దేవర' మూవీ ఎలా ఉండబోతుంది? తారక్‌ని ఎలా హ్యాండిల్ చేయగలడు అనే చర్చ విపరీతంగా జరిగింది. ఒక దశలో ఆచార్య ఫ్లాప్ బాధ్యత ఎవరిది అన్న సందేహాలు కూడా గుప్పుమన్నాయి. దీంతో కొరటాల ఈ చర్చకు ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేశాడు. ఆచార్య సినిమా ఫ్లాప్ తనకు దేవర తీసేటప్పుడు ఒత్తిడి కలిగించలేదని, అలాగే అందరికంటే ముందు చిరంజీవి గారే నువ్వు బౌన్స్ బ్యాక్ అవుతావు శివ అనే మెసేజ్ చేశారని అన్నారు. అంతేకాకుండా దేవరకు ముందు అల్లు అర్జున్‌తో అనుకున్న ప్రాజెక్ట్ ఇది కాదని క్లారిటీ ఇచ్చారు. కాగా, మొన్నటి వరకు అల్లు అర్జున్‌తో షెల్ఫ్ అయిన ప్రాజెక్ట్ దేవరనే అనే ఊహాగానాలు నడిచిన విషయం తెలిసిందే. దేవర మూవీని రెండు పార్ట్ లుగా తీయడానికే కథే కారణమన్నారు. కేవలం స్టోరీ నేరేట్ చేయడానికి 4 గంటల సమయం పట్టిందని చెప్పుకొచ్చారు. దేవర కథ కేవలం ఎన్టీఆర్‌ను దృష్టిలో పెట్టుకుఇన తయారు చేసిందని కూడా వివరించారు.

# సృజనాత్మకతకు “అంతరిక్షమే హద్దు”.








**వేగుచుక్క న్యూస్,హైదరాబాద్, సెప్టెంబర్24**

సృజనాత్మకతకు అంతరిక్షమే హద్దని, ఎంచుకున్న రంగంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్ అన్నారు. రవీంద్రభారతీలో తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సహకారంతో తెలుగు రీజియన్ మళయాళీ అసోసియేషన్ , హైదరాబాద్ ఫోరమ్ ఫర్ పొలిటికల్ కార్టూనిస్ట్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో స్పేస్ టూన్ పేరిట కార్టూన్ ఎగ్జిబిషన్ నిర్వహించిన కార్యక్రమంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్ కలిసి పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. తెలంగాణ జానపద గిరిజన కళారూపాల సంప్రదాయంలో గుస్సాడీ, డప్పు కాళాకారుల విన్యాసాలతో సోమనాథ్ కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సోమనాథ్ మాట్లాడుతూ, యువకుడిగా ఉన్నప్పుడు తాను కార్టూన్లు వేసేవాడనని, తనకు కార్టూనిస్ట్ లు అన్న కార్టూన్ లో ఉండే చమత్కారం అన్న ఎంతో ఇష్టమని అన్నారు. ప్రఖ్యాత కార్టూన్ సిరీస్ టిన్ టిన్ లో వేసిన స్పేస్ షిప్ కార్టూన్ తనను ఎంతో ఆశ్చర్యపరిచేదని , ఇప్పుడుభారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) కు అధినేత కావడం ఆనందంగా ఉందని చెప్పారు. భారతదేశం అతి తక్కువ కాలంలో, అతి తక్కువ బడ్జెట్ తో విజయాలు సాధిస్తుందని, దానికి కారణం మన సైంటిస్టులే అని.. విక్రం సారబాయ్ తో మొదలెపెట్టిన ప్రస్థానం ఇప్పుడు చంద్రయాన్ 3 వరకు ఎంతో ప్రగతి సాధించిందని తెలిపారు. కొత్తగా ఈ రంగాన్ని ఎంచుకునే వారికి సహకారం, ప్రోత్సాహం అందించి కొత్త కార్టూనిస్టులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత సీనియర్ కార్టూనిస్ట్ లపై ఉందని వ్యాఖ్యానించారు. స్పేస్ థీమ్ తో కార్టూన్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసిన భాషా, సాంస్కృతిక శాఖను ఈ సందర్భంగా అభినందించారు. **అంతరిక్ష పరిశోధనకు సంబంధించి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సోమనాథ్ సమాధానిమిచ్చారు.** అంతకుముందు మంత్రి జూపల్లి మాట్లాడుతూ, కార్టూన్ అంటే మూడక్షరాలే. కానీ.. ఆ కార్టూన్‌లో కనిపించే మూడు గీతల్లోనే ముప్పై అర్థాలు దాగి ఉంటాయన్నారు. కార్టూన్లు- ఆలోచింపజేస్తాయని%ా% అందుకే కార్టూన్లంటే అందరికీ ఇష్టమేనని, కార్టూన్ అసామాన్యులనే కాదు, సామాన్యులను కూడా ప్రభావితం చేయగల కళ అని అభిప్రాయపడ్డారు. ప్రముఖ కార్టూనిస్టులు కె. శంకర్ పిళ్ళై, ఆర్‌కె లక్ష్మణ్, ఇ.పి. ఉన్నీ లాంటి ఎందరో కార్టూనిస్టులు కార్టూన్ రంగాన్ని సుసంపన్నం చేసారని తెలిపారు. సమకాలీన రాజకీయాలపై ఆర్కే లక్ష్మణ్ కార్టూన్లు చాలా కటువుగా ఉండేవని చెప్పారు. ప్రస్తుతం అన్ని కళాకారులతో పాటు కార్టూనిస్టులకు కూడా కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణ ఉందని, అందుకే తెలంగాణ ప్రభుత్వం కార్టూనిస్టులను కూడా సగౌరవంగా ప్రోత్సహిస్తూ వస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రం వెంకటేష్, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, లిబి బెంజమిన్, కేరళ కార్టూన్ అకాడమీ చైర్మన్ సుధీర్ నాథ్, హైదరాబాద్ ఫోరమ్ ఫర్ పొలిటికల్ కార్టూనిస్ట్స్ అసోసియేషన్ చైర్మన్ శంకర్, కార్యదర్శి మృత్యుంజయ్, కార్టూనిస్టులు సుభాని, నర్సిం, వెంకటేష్, రాకేష్, పాల్గొన్నారు.

**ఇస్రో చైర్మన్ సోమనాథ్.**

**ఘనంగా స్పేస్ టూన్ కార్టూన్ ఎగ్జిబిషన్.**

# పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి.

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.





**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, సెప్టెంబర్ 24**

స్వచ్ఛత సేవా పక్షోత్సవాలలో విస్తృతంగా పాల్గొని పరిసరాలు పరిశుభ్రత, మొక్కల నాటి సంరక్షించడం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున రాజంపేట మండల కేంద్రంలో జరిగిన పలు కార్యక్రమాల్లో కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవా హీ కార్యక్రమం క్రింద పల్లె ప్రకృతి వనం , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూర్బా బాలికల విద్యాలయం.లలో కలెక్టర్ మొక్కలు నాటారు.స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా కే.జి.బి.వి. లో విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ తిలకించి విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే అన్నారు. విద్యార్థులకు లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ దిశగా చదువు సాగించాలని సూచించారు. విద్యార్థులకు క్యారియర్ గైడెన్స్ ఒరిఎంటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం కిచెన్ గదులను తనిఖీ చేశారు. అనంతరం కే.జి.బి.వి. ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఓ. పి. సేవలు విస్తృత పరచాలని అన్నారు. రోగులతో ముచ్చటిస్తూ ప్రాథమిక కేంద్రంలో అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్ర పరచాలని మండల అభివృద్ధి అధికారిని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రుల్లో మొక్కలను నాటారు. ఆసుపత్రిలో పండ్ల మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. అనంతరం రాజంపేట తహసిల్ కార్యాలయాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలు, ధరణీ వివరాలు, మండలంలోని విస్తీర్ణం వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలోని రికార్డు గదులను పరిశీలించి, పాత రికార్డుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమాలలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. పద్మ, డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. చంద్ర శేఖర్, తహసీల్దార్ అనిల్ కుమార్, మండల విద్య అధికారి రామ స్వామి, కే.జి.బి.వి. అధ్యాపకులు, విద్యార్థులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టంగా ఓటరు జాబితా సవరణ.

**సీఈఓ సుదర్శన్ రెడ్డి. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష.**






**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 24 :**

ఎస్ఎస్ఆర్-2025 లో భాగంగా నిర్వహిస్తున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను కట్టుదిట్టంగా చేపడుతూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ నెట్ 2.0 తదితర అంశాలపై కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీ.ఈ.ఓ మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణలో భాగంగా కొనసాగుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియ వేగవంతమయ్యిందని, వారం రోజుల వ్యవధిలోనే 55 శాతం నుండి 95 శాతానికి చేరుకుందని జిల్లా కలెక్టర్లు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ లు, సూపర్వైజర్లను అభినందించారు. అయితే మరో ఐదు రోజుల వ్యవధి మాత్రమే మిగిలి ఉన్నందున గడువులోపు ఇంటింటి సర్వేను అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బీఎల్ఓలు, సూపర్వైజర్లు తప్పనిసరిగా ప్రతి ఇంటిని, తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని తప్పక సందర్శించాలని, తద్వారా ఓటరు జాబితాలో ఎలాంటి సాంకేతిక తప్పిదాలు చోటుచేసుకునేందుకు అవకాశం ఉండదని హితవు పలికారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియను ఓటరు ముసాయిదా జాబితా వెలువరించడానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం కొనసాగుతున్న ప్రదేశాన్ని తెలియజేసేలా ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని , ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదని అన్నారు. కాగా, మెదక్ , నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ స్థానాలతో పాటు, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గ స్థానాల పరిధిలోని ఓటర్ల పేర్ల నమోదు కోసం ఈ నెల 30న పబ్లిక్ నోటీస్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు కోసం పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 38 కాలేజీల్లో జాబ్ గ్యారంటీ కోర్సు.

**కాలేజీల జాబితా విడుదల చేసిన ప్రభుత్వం.**

**డిగ్రీతో పాటు సరికొత్తగా స్కిల్ డిగ్రీ.**

**ఆన్ లైన్ పోర్టల్ లో 10 వేల స్టూడెంట్స్ డేటా.**

**క్యాంపస్ సెలక్షన్లల తీరుగా ఆన్ లైన్ సెలక్షన్లు.**

**దేశంలోనే వినూత్న ప్రయోగానికి నేడే శ్రీకారం.**

**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 24:**

రాష్ట్రంలో ఈ ఏడాది డిగ్రీ, ఇంజనీరింగ్ లో చేరిన విద్యార్థులకు బ్యాంకింగ్ ఫైనాన్స్ ఇన్సురెన్స్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది.రెగ్యులర్ డిగ్రీతో పాటు మినీ డిగ్రీ కోర్సుగా బీఎఫ్ఎస్ఐ నైపుణ్య శిక్షణను అందించే వినూత్న కార్యక్రమాన్ని ఈ నెల 25న ప్రారంభిస్తోంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు ఈ కార్యక్రమాన్ని ఆవిష్కరిస్తారు. ఉన్నత విద్యామండలి గుర్తించిన 18 ఇంజనీరింగ్ కాలేజీలు, 20 డిగ్రీ కాలేజీల్లో చదువుతున్న 10 వేల మంది విద్యార్థులకు ఈ శిక్షణను అందించనుంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మేలు జరిగేలా ఈ కాలేజీలను ఎంపిక చేసింది. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక జాబ్ డిమాండ్ ఉన్న బీఎఫ్ఎస్ఐ సంస్థలకు అవసరమైన నిపుణులను తీర్చిదిద్దేందుకు ఈ కోర్సు ఉపయోగపడుతోంది. అత్యంత ఖరీదైన ఈ కోర్సును డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉచితంగా అందించనుండటం విశేషం. ఈ ప్రోగ్రాంలో భాగంగా శిక్షణను అందుకుంటున్న 10 వేల మంది విద్యార్థుల వివరాలతో రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రత్యేక ఆన్లైన్ పోర్టల్ రూపొందిస్తోంది. విద్యార్థుల బయోడేటాతో పాటు చదువుతున్న కాలేజీ, వారి విద్యార్హతలు, సాంకేతిక కోర్సుల అనుభవం వివరాలన్నీ అక్కడ పొందుపరుస్తారు. బీఎఫ్ఎస్ఐ రంగంలో పేరొందిన కంపెనీలు తమకు అవసరమైన ఉద్యోగులను ఎంపిక చేసుకునేందుకు ఈ పోర్టల్ వారధిగా పని చేస్తుంది. బీఎఫ్ఎస్ఐ కంపెనీలు ఈ పోర్టల్లో ఉన్న విద్యార్థులతో నేరుగా వీడియో కాల్ ద్వారా ఇంటర్వ్యూ చేసే వీలుంటుంది. దీంతో డిగ్రీ, ఇంజనీరింగ్ లో చేరిన విద్యార్థులకు చదువుతో పాటు ఉద్యోగ భరోసాకు ప్రభుత్వం కొత్త బాటలు వేసింది.

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సహకారంతో బీఎఫ్ఎస్ఐ కన్సార్టియం మినీ డిగ్రీ కోర్సుకు అవసరమైన సిలబస్ను రూపొందించింది. ప్రభుత్వంపై ఆర్థిక భారం లేకుండా సీఎస్ఆర్ నిధులను సమీకరించి మూడేండ్ల పాటు ఈ శిక్షణను అందించేలా మంత్రి శ్రీధర్? బాబు బీఎఫ్ఎస్ఐ సంస్థల ప్రతినిధులతో పలుమార్లు సంప్రదింపులు జరిపారు. ఈక్విప్పో అనే సంస్థ ఈ ప్రోగ్రాంకు రూ.2.50 కోట్లు అందించేందుకు ముందుకు వచ్చింది. విద్యార్థులకు ఉపాధి కల్పించేలా జీసీసీలకు, ప్రభుత్వానికి అనుసంధాన కర్తగా ఉండటంతో పాటు సీఎస్ఆర్ నిధులను సమీకరించనుంది.

**ఈ కోర్సుకు ఎంపిక చేసిన కాలేజీలు**

**(నాన్ ఇంజనీరింగ్ 20 కాలేజీలు)**

పింగళి ప్రభుత్వ మహిళా కాలేజీ, వడ్డేపల్లి, హన్మకొండ
ఎస్.ఆర్ , బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, ఖమ్మం
నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, నల్గొండ
ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, హైదరాబాద్
భవన్ డిగ్రీ మరియు పి.జి కాలేజీ, హైదరాబాద్
ప్రభుత్వ సిటీ కాలేజీ, హైదరాబాద్
ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, సిద్దిపేట
ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ, బేగంపేట
ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, ఖైరతాబాద్
ఇందిరా ప్రియదర్శిని మహిళా డిగ్రీ కాలేజీ, నాంపల్లి
నిజాం కాలేజీ, హైదరాబాద్
ఆర్.బి.వి.ఆర్.ఆర్ డిగ్రీ కాలేజీ, హైదరాబాద్
సెయింట్ అన్స్ మహిళా డిగ్రీ కాలేజీ, మెహిదీపట్నం
సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా డిగ్రీ కాలేజీ, హైదరాబాద్
సెయింట్ పియస్ ఎక్స్ మహిళా డిగ్రీ కాలేజీ, నాచారం
తారా ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, సంగారెడ్డి
ఎం.వి.ఎస్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, మహబూబ్‌నగర్
ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, కరీంనగర్
తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, కోఠి
గిరిరాజ్ ప్రభుత్వ కాలేజీ, నిజామాబాద్

**ఇంజనీరింగ్ కాలేజీలు (18):**

1. బివిఆర్ఐటి హైదరాబాద్ ఇంజనీరింగ్ కాలేజీ (జెఎన్‌టియు హెచ్)
2. జి.నారాయణమ్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (జెఎన్‌టియు హెచ్)
3. గోకరాజు రంగరాజు ఇంజనీరింగ్ %డ% టెక్నాలజీ కాలేజీ (జెఎన్‌టియు హెచ్)
4. జె.బి ఇంజనీరింగ్ % డ% టెక్నాలజీ కాలేజీ (జెఎన్‌టియు హెచ్)
5. జెఎన్‌టియు కూకట్‌పల్లి ప్రధాన క్యాంపస్ (జెఎన్‌టియు హెచ్)
6. కేశవ్ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (జెఎన్‌టియు హెచ్)
7. మహాత్మా గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (జెఎన్‌టియు హెచ్)
8. వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీ (జెఎన్‌టియు హెచ్)
9. వల్లూరుపల్లి నాగేశ్వరరావు విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ , టెక్నాలజీ (జెఎన్‌టియు హెచ్)
10. కిట్స్ వరంగల్ (కేయూ)
11. చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఓయూ)
12. మాతృశ్రీ ఇంజనీరింగ్ కాలేజీ (ఓయూ)
13. మాటూరి వెంకట సుబ్బారావు ఇంజనీరింగ్ కాలేజీ (ఓయూ)
14. మెథడిస్ట్ ఇంజనీరింగ్ %డ% టెక్నాలజీ కాలేజీ (ఓయూ)
15. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కాలేజీ (ఓయూ)
16. స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ %డ% టెక్నాలజీ కాలేజీ (ఓయూ)
17. ఆర్జీయుకేటీ బాసర (ఆర్జీయుకేటీ)
18. బివి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, నర్సాపూర్ (జెఎన్‌టియు హెచ్)